2. ఎక్కువ ప్రేమలు - చక్కని స్తోత్రము - లక్కడ మన మంత = మిక్కిలి ప్రియు డు - దేవుని కిడుదుము - ఒక్క మనసుతోను ॥స్తోత్రము॥

3. కన్నీ రుండదు - చావు కష్టము - లెన్నటి కుండవుగా = కన్నను మన శృం - గారపు బ్రతుకు - లెన్నఁదరము గాదె ॥స్తోత్రము॥

4. వాగును వీణెలు - సాగును పాటలు - సతతముగా నచట = రాగము లెంతో - రమ్య మై యుండును -బాగింతన లేము ॥స్తోత్రము॥

5. మరల నిచటఁ గూ - డుదుమో లేదో - మన మందరము = త్వరలో మున పర - లోకపు దండ్రి - తోడ నుందు మేమో ॥స్తోత్రము॥

6. గొఱ్ఱెపిల్ల రక్తము - విలువచ్చట - గొప్పది గాంతుముగా = గురుతరమగు మన దేవుని ప్రేమను -కూర్మితో జూతుముగా ॥స్తోత్రము॥

7. పరమ తండ్రితోఁ - ప్రభుయేసునితోఁ - బరిశుద్ధాత్మునితో = స్థిరముగనుందుము - మరి దూతలతోఁ - బరలోకమునందున్ ॥స్తోత్రము॥

- గొల్లపల్లి నతానియేలు

## 606 *Blest be the tie that binds*

1. స్నేహంపు బంధమా
శుభంబు నొందుమా
సత్క్రైస్తవ సావాసము
స్వర్గంబుఁ బోలును

2. ప ంశు పాదముల్
ప్రార్థించి కొల్తుము
భయ, నిరీక్షణాశలు
ప్రార్థన లొక్కటే

3. ఒండొర్ల బాధలన్
ఓదార్చు కొందుము
ఒలికెడి కన్నీటితో
ఒప్పు మా స్నేహము

4. వియోగ కాలము
విచారమైనను
వీలౌ మరలకూడుట
విజయ మైత్రితోన్

- జాన్ ఫాసెట్
అను : ఏ.బి. మాసిలామణి



## 607 *God be with you till we meet again*

1. ముందు కందరును జేరను
ఎందు బోయినన్ గాపాడి
తొందరల్మ తేమ్మిరాక
బంధుఁడేసు నిన్ను గావుతన్
॥యేసుని సన్నిధి
నేకమైగూడుదాఁక
దాసుని ధీరతన్
దైవపిత నిన్ను గావుతన్ ॥

2. ఱెక్క నీడ నిన్ను c జెర్చుచు
మిక్కుటంపు ప్రేమఁజూపిc
చిక్కులాప తిల్లకుండ
మక్కువన్ ప్రభుండుగావుతన్

3. నాఁడు నాడాహారమిచ్చుచు
వేడుకన్ గౌగిటఁ జేర్చి
కీడులందు నిన్ను గాంచి
తేడునిన్నుఁ బ్రోచికావుతన్

4. చావు యొక్క భీతిలేకను
జీవమార్గమందుఁ దోడై
రేవుఁజేరుఁదాక బ్రోచి
పావనుండు నిన్ను గావునన్

-జెర్మియా ఇ. రేంకిన్

# జాతీయోత్సవములు

## 608 మాతృదేశ సేవ

రా -హిందూస్థాని (చాయ : శ్రీ యెహోవా నీకొసంగెద) తా -ఆది

దేశసేవఁజేసి దేవ - దాసులై వర్ధిల్లుఁ డిలలో = మోసమార్గములను వీడి - యేసుని నిజదాసు లగుఁడి -దోసములను వీడి దేవ - దాసులై వర్ధిల్లుc డిలలో ॥దేశ॥

1. దేశ బంధువు యేసువే మన - దేశ రక్షకుఁ డాయనే = దేశ మంత యేసు మనసుతో - నాశతో సేవించుడి ॥దేశ॥

2. నీతి న్యాయంబులు గలిగియు - నిష్ఫలందు మెలఁగియు = నిత్య ప్రేమ చూపి యేసు - నిష్ఠ లేక మేలు లేదు ॥దేశ॥

3. వినయశక్తి నెంతగా వివ - రించిన బోధించిన = విశ్వ విభుండౌ యేసు వినయ - విధము లేక మేలు లేదు ॥దేశ॥